ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 643

ఉదయం

ఆంధ్రజ్యోతి

★★

Telephone : 4343

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12/1/03

సంపుటి 8 :: సంచిక 328 | విజయవాడ, మే 30, 1968 గురువారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సబ్స్క్రిప్షన్ పేపెంట్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

ఐ. ఆర్ -5 అద్భుతమైన వరి

ఐ. ఆర్-8 కంటె ఎక్కువ రాలుబడి నిచ్చును.

* తెగుళ్ళు తక్కువ * సూక తాదు

ఎత్తైనముల అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

బాబాస్ సీడ్ ఫారం

(P. O.) పోతునూరు, ఏలూరు తాలూకా.

మైసూరులో వీరేంద్రపాటిల్ మంత్రివర్గ ప్రమాణస్వీకారం

పన్నెండు మంది క్యాబినెట్, అయిదుగురు స్టేట్, పదకొండు మంది డిప్యూటీ మంత్రుల నియామకం

శ్రీ బి.డి. జెట్టి, శ్రీ దేవరాజ ఉర్స్, శ్రీ ఆర్.ఎం. పాటిల్, శ్రీ ఎస్. ఆర్. కాంతి ప్రభృతుల మినహాయింపు

హరిజనులకు, యువతరానికి ఇతోధిక ప్రాతినిధ్యం

బెంగళూరు, మే 29—

మైసూరులో శ్రీ వీరేంద్రపాటిల్ నాయకత్వాన ఏర్పడిన కొత్త మంత్రివర్గం నేటి ఉదయం ఇక్కడ రాజభవన్‌లో ప్రమాణ స్వీకారంచేసింది.

ఈ కొత్త మంత్రివర్గంలో మొత్తం 28 మంది సభ్యులు వున్నారు. వారిలో పన్నెండుమంది క్యాబినెట్ మంత్రులు, అయిదుగురు స్టేట్ మంత్రులు, పదకొండు మంది డిప్యూటీ మంత్రులు.

మైసూరు రాష్ట్రంలో స్టేట్ మంత్రులను నియమించడం ఇదే ప్రథమం. నిజలింగప్ప మంత్రివర్గంలో కంటే నూతన మంత్రి వర్గంలో ఏడుగురు సభ్యులు ఎక్కువగా వున్నారు.

కొత్త మంత్రులచేత నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో గవర్నరు శ్రీ జి. ఎస్. పాఠక్ ప్రమాణస్వీకారం చేయించారు.

అంతకుముందు శ్రీ ఎస్. నిజలింగప్ప, అయన సహచరులు అందజేసిన రాజీనామా గవర్నర్ ఆమోదించారు.

ముఖ్యమంత్రిగా పదవి స్వీకరణ చేసిన శ్రీ నిజలింగప్ప కొత్తమంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైనారు. కాని అయనమంత్రివర్గంలో సభ్యులైన శ్రీ బి.డి. జెట్టి, శ్రీ దేవరాజ అర్స్, శ్రీ ఆర్. ఎం. పాటిల్, శ్రీ ఎస్. ఆర్. కాంతి, శ్రీ జి. నారాయణగౌడ ఉత్సవానికి హాజరుకాలేదు. వారు కొత్తమంత్రివర్గంనుంచి మినహాయింపబడ్డారు.

శ్రీ వీరేంద్రపాటిల్ వయస్సు 44 సంవత్సరాలు.

మారిన మంత్రి వర్గంలో అంత సంఖ్యాకులు యువతరంవారు. తగిన మంత్రి పదవులను నిర్వహించిన ఏడుగురు ప్రముఖులు బాగా తగ్గి స్థానాన్ని పొందారు. వారంతా ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, శ్రీయుతులు గత మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్, మాజీ రవాణా మంత్రి శ్రీ మహమ్మద్ అలి, మాజీ అర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, మాజీ ఆరోగ్యమంత్రి శ్రీ కె. ఎట్టి స్వామి, మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ బి. రాచయ్య, మాజీ సహకార మంత్రి శ్రీ పి. ఎం. నాంగౌడ, మాజీ విద్యా వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ కె. పి. శంకర గౌడ వున్నారు. వీరి కొత్త పోర్టు ఫోలియోలు నేడు ప్రకటించబడతాయి.

క్యాబినెట్ మంత్రులుగా నియమితులైన కొత్త సభ్యులు వీరు: శ్రీ కె. కెంగల్ హనుమంతయ్య, శ్రీ రాజ, శేఖరయ్య, శ్రీ పి. రామకృష్ణ. ఇందులో మొదటి వారు వాణిజ్య మంత్రి వర్గంలో ఉప మంత్రిగావున్నారు.

ప్రసిద్ధ కాంగ్రెసువాది, కర్ణాటక రాష్ట్రోద్యమ నాయకుడు శ్రీ అంచెప్పా జి. దొడ్డమేట్టి మంత్రివర్గ నియమితులైనారు. శ్రీ బసవరాజ హనుమంతప్ప, శ్రీ జి. వి. వి. శంకరరావు, శ్రీ జి. వి. ఎస్. లింగయ్య, శ్రీ బి. ఎకందాసా రెడ్డి వారు స్టేట్ మంత్రులుగా నియమితులైనారు. శ్రీ హనుమంతప్ప, శ్రీ శంకరరావు, చివరి ఇద్దరు నిజలింగప్ప మంత్రివర్గంలో ఉపమంత్రులుగా వున్నారు. శ్రీ లింగారెడ్డి వారు తగిన ఉపమంత్రి అయ్యారు.

గుండెజబ్బుతో బాధపడుతున్న శంకర గౌడ ప్రమాణస్వీకారోత్సవానికి అందివచ్చలేదు. అయన కుర్చీలు ఖాళీలై వుంది ప్రమాణ స్వీకారం జరుగలేదు.

పదకొండు మంది ఉపమంత్రులలో ముగ్గురు శ్రీ హెచ్. పి. తొంబయ్య, శ్రీ ఎ. పి. అప్పన్న, శ్రీ డి. బి. ఎదాంగాతాలు. శ్రీ బి. ఎస్. గౌడ, శ్రీ డి. సంజీవప్ప, శ్రీమతి ఇందిరాదేవి, శ్రీ జి. బసవప్ప, శ్రీ జి. తిమ్మప్ప, శ్రీ మల్లికార్జునరావు వారు కొత్తవారు. శ్రీ బసవప్ప కొన్ని మాసాలక్రితం కాంగ్రెసు చేరారు. అయన కిందటసారి ఎన్నికలలో సంయుక్త సోషలిస్టు పార్టీ టికెట్టుమీద ఎన్నికైనారు.

శ్రీ బి. ఎస్. గౌడ, శ్రీ డి. ఎస్. ఈశ్వరప్ప మాజీ ఎం. ఎల్. సి. సభ్యులు. వారు జనరల్ ఎన్నికలకు ముందు కాంగ్రెసులో ప్రవేశించారు.

పాత మంత్రివర్గంలో బెలాంబిల్లా ప్రతినిధిగా డిప్యూటీ మంత్రి హోదాలో ఉన్న ఒక సభ్యుడు వుండేవారు. కొత్త మంత్రి వర్గంలో ఆ జిల్లానుంచి ఇద్దరు క్యాబినెట్ మంత్రులు, ఒక డిప్యూటీ మంత్రి ఎన్నిక కావడం ఒక విశేషం.

మంత్రివర్గంలో హరిజనుల ప్రాతినిధ్యం కూడా ఒకటినుంచి రెండుకు పెరిగింది. దాదాపు అన్ని జిల్లాలు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యాన్ని గడించాయి.

ఏడవ ముఖ్యమంత్రిగా శ్రీ వీరేంద్ర పాటిల్

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మైసూరు ముఖ్యమంత్రులుగా వున్న వారిలో శ్రీ వీరేంద్రపాటిల్ ఏడవ వారు. అయనకు ముందు ముఖ్యమంత్రులుగా వున్న అర్సుగారు శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ కడిదాల్ మంజప్ప, శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ బి. డి. జెట్టి, శ్రీ ఎస్. ఆర్. కాంతి.

శ్రీ కాంతి, శ్రీ మంజప్ప కొన్ని మాసాలు మాత్రమే ముఖ్యమంత్రి పదవిని అలంకరించారు.

తుపాన్ మూలంగా నలుగురు మృతి

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, మే 29— పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాలు, బర్ద్వాన్ జిల్లాలలో నిన్న సాయంత్రం వచ్చిన తుపాను మూలంగా నలుగురు చనిపోయినట్లు నేడు ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

24 పరగణాల జిల్లాలో ఇచ్చాపూర్‌లో ఏడుగురు పడడం మూలంగా ఇద్దరు బాలురు చనిపోయారు. బర్ద్వాన్ జిల్లాలో ఏడుగురు పడడం మూలంగా కొన్ని వాటిలో నిన్నటివో ఒక గనికార్మికుడు చనిపోయారు. అనేకమందికి గాయాలు తగిలాయి.

కలకత్తాలోని ఉత్తర ప్రాంతంలోను, బర్ద్వాన్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలోను విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. తుపాను మూలంగా కలకత్తా రేడియో, మ్యూజియాల మధ్య టెలిఫోన్ సంబంధాలు తీసివేశారు.

శ్రీ ఖందూభాయ్ దేశాయ్ సానుభూతి

రేణిగుంట ప్రమాదంలో మృతుల కుటుంబాలకు

హైదరాబాద్, మే 29— రేణిగుంట స్టేషన్ వద్ద జరిగిన ఘోరమైన రైల్వే ప్రమాదంలో తన తమ్ముడు అంబోకను కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖందూభాయ్ దేశాయ్ తెలియజేశారు.

చిత్తూరుజిల్లా కలెక్టరుకు పంపించిన ఒక సందేశంలో, ఆ సంఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు తన గాఢసానుభూతిని తెలియజేయవలసిందిగా కోరారు.

వడ దెబ్బకు బీహార్‌లో 31 మంది మృతి

జాసిది రైల్వేస్టేషన్‌లో పెక్కుమంది ప్రయాణికులు స్పృహదప్పినట్టు వార్త

పాట్నా, మే 29—

నవాదా సబ్‌డివిజన్‌లో మరి అయిదుగురు వడగాడ్పుకు మృతి చెందడంతో బీహార్‌లో ప్రస్తుతి వడగాడ్పుకు మృతిచెందినవారి సంఖ్య ముప్పై ఒకటికి పెరిగినట్లు నేటి ఉదయం ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

తరిమోయిన అయిదుగురిలో ముగ్గురు ఒక వృద్ధుడు ఈ వారం మొదట్లో వడ మూలంగా చిల్లాకు చెందినవారు. ఇద్దరు దెబ్బతగిలి తరిమోయారు.

డిమోహరి సబ్ డివిజన్‌కు చెందినవారు.

జాసిది రైల్వే స్టేషన్‌లో వున్న అనేక మంది ప్రయాణికులు, రైలు ఆలస్యంగా రావడం మూలంగా గత శనివారంనాడు స్పృహతప్పి పోయినట్లు ఇక్కడకు దగ్గరగావున్న స్టేషన్‌లో ఒక విద్యార్థి తిరమన్ గ్రామంలో అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

డిమోహరిలో నిన్న ఉష్ణోగ్రత 118 రావడం మూలంగా గత శనివారంనాడు పాఠశాలలు మూసివేశారు. మోహనపూర్‌లో ఒక విద్యార్థి తిరమన్ గ్రామంలో తన అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

సెనెటర్ కెనెడీ ఓటమి

బోస్టన్, మే 29— అమెరికా ప్రెసిడెంట్ పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి నిర్ణయించుకొనడానికి ఓర్గాన్ నుంచి జరిగిన ప్రాథమిక ఎన్నికలలో సెనెటర్ మెక్‌కార్తి గెలుపొందారు.

అయనతో పోటీచేసిన సెనెటర్ రాబర్ట్ కెనెడీ తన అపజయాన్ని అంగీకరించారు.

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని నిర్ణయించుకొనడానికి ఓర్గాన్ నుంచి జరిగిన ప్రాథమిక ఎన్నికలలో మాజీ వైస్ ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ తన ప్రత్యర్థులపై అధిక్యతను సంపాదించారు.

ప్రపంచ వాతావరణ శాస్త్రసంస్థ కేంద్రం పాల్గొనడానికి భారత ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 29— ప్రపంచ వాతావరణ సంస్థ దూరాంచిన ప్రపంచ వాతావరణ సదస్సు సమావేశంలో పాల్గొనడానికి భారతదేశం నిర్ణయించింది.

ఆ సమావేశం ప్రకారం న్యూఢిల్లీలో ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం ప్రాంతీయ టెలి కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తారు.

కేరళ పరిస్థితి:

రైట్ కమ్యూనిస్టులపై నంబూద్రిపాద్ ఆరోపణలు

కాంగ్రెసుమద్దతుతో నాన్-మార్క్సిస్టుప్రభుత్వ స్థాపనకు కుట్ర పన్నుతున్నట్టు ప్రకటన

(యు.ఎన్.ఐ.)

తిరువేంద్రం, మే 29—

కేరళలో మార్క్సిస్టులను వేరుచేసి, కాంగ్రెసు, కేరళ కాంగ్రెసుల మద్దతుతో నాన్-మార్క్సిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి జరుగుతున్న కుట్రలో పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్, అయన సహచరులైన రైట్ కమ్యూనిస్టులు "ప్రముఖ యాత్ర" నిర్వహిస్తున్నట్టు తనకు "విశ్వసనీయమైన సమాచారం" అందినట్టు ఇడి ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ప్రకటించారు.

శ్రీ నంబూద్రిపాద్, శ్రీ గోపాలన్ ఇక్కడ జరిగిన పత్రికా సమావేశాలలో పూర్వపద్ధతిలో సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

శ్రీ టి. వి. థామస్ ఇటీవల పొన్నానీ, త్రిచూరులలో చేసిన "సంచరిస్తున్న ప్రసంగాలు" ఈ కుట్రను దృష్టిలో పెట్టుకొని చేసినట్టివనీ ఇరువురు మార్క్సిస్టు నాయకులు ఆరోపించారు.

తాము తిరిగి ఇట్టి సమస్యలన్నిటిని చర్చిస్తామనీ, సమస్యలతో సరి ధిక్కరించి వచ్చిన నాలుగు పార్టీలను పరిష్కారం కొరకు రైట్ కమ్యూనిస్టులకు తాము స్పష్టం చేస్తున్నట్టు మార్క్సిస్టు నాయకులు ప్రకటించారు.

తాము ఇట్టి తీవ్రమైన ఆరోపణ చేసి, సంయుక్త చెందుతామనే భావంతో కాక, రైట్ కమ్యూనిస్టులు మాటలలో పల్లెత్తిన సమస్యలన్నిటిని పరిష్కరించి ఎటువంటి చేయాలన్న లక్ష్యంతో తాము ఇందులో పాల్గొనవలసినదని శ్రీ నంబూద్రిపాద్ శ్రీ గోపాలన్ ఉద్ఘాటించారు.

మార్క్సిస్టు నాయకులు తమ ప్రకటనలో ఇంకా ఇలా తెలియచేశారు:

"మేము ఏ విధానాలైతే యుక్తమైనవని భావిస్తున్నామో వాటిని అమలుపరిచడంలో మమ్మల్ని వెలివేయడానికి కామ్రేడ్ టి. వి. థామస్ అయన అనుచర వర్గం చేయగల ప్రయత్నాలు మమ్మల్ని అన్నిటికీ లొంగదీయలేవు. 1962-1963 అనుభవాలు ఈ వాస్తవాన్ని రుజువు పరచాయి. ఒకప్పుడు మమ్మల్ని "చెడ్డ ఎజెంట్లు" అని, "వాళ్ళవన్నీ ఏజెంట్లు" అని పిలిచిన రైట్ కమ్యూనిస్టులు ఆ విషయాన్ని గుర్తించవలసిన సమయం అసన్నమైంది.

"నిండా అవిశ్వాసి కరమైన శ్వేత పత్రంలో పొందు పరచిన సమాచారంలో అధిక భాగాన్ని సమకూర్చిన వారి చేతలో అన్న విషయంకూడా జరగవచ్చిలేమే.

"ఇదంతా గతించిన విషయంగా పరిగణించాలని మేము అనుకున్నాము. కాని, మమ్మల్ని రాజకీయరంగం నుంచి వెలివేయడానికి రైట్ కమ్యూనిస్టులు తిరిగి తమ వాక్చాతుర్యాలను ఆవలించడం మొదలు పెట్టిన కారణంగా కొన్ని వాస్తవ విషయాలను ప్రజల ముందు పెట్టాలని మేము నిశ్చయించుకున్నాము."

"ప్రివిపర్సుల రద్దు నిర్ణయం మారబోదు"

మాజీ సంస్థానాధిపతులకు హోంమంత్రి శ్రీ చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 29—

తమ ప్రివిపర్సులు రద్దు చేయాలన్న ప్రతిపాదనను పునఃపరిశీలన చేయాలని మహారాజాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు నిరాకరించారు.

మహారాజాల ప్రతినిధులతో శ్రీ చవాన్ నేడు గంటసేపు ఇక్కడ సంభాషణలు జరిపారు.

ప్రివిపర్సులను రద్దు చేయాలన్న విషయాన్ని వెనక్కు మళ్ళించమంటూ లేదని హోం మంత్రి ఆ ప్రతినిధులతో చెప్పినట్టు తెలుస్తున్నది. "ఇప్పుడు సమస్యల్లా దానిని ఏ పద్ధతిగా అమలుజరపడం అనేదే"నని అయన వారికి స్పష్టం చేసినట్టు కూడా తెలుస్తున్నది.

మహారాజాల ప్రతినిధులతో తాము జరిపిన చర్చల వివరాలన్నిటిని క్యాబినెట్‌కు తెలియజేస్తామనీ, ప్రివిపర్సుల రద్దుకు ఏ చర్యలు తీసుకోవాలో నూచిస్తామనీ.

ప్రివిపర్సుల రద్దు పథకాన్ని తాము ఆమోదించలేకపోయినప్పటికీ వారు శ్రీ చవాన్‌కు తెలియజేసినట్టు తెలుస్తున్నది.

తమ ఇష్టాలకు విరుద్ధంగా ప్రభుత్వం గుర్తించలేనివి వారు పట్టుదల చేశారు.

ఆ ప్రతినిధులు లేవనెత్తిన విషయాలకు సమాధానం చెబుతూ, ప్రివిపర్సులను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన తరువాత, ఇంకా మరిలేదిల్లా దానిని ఎలా అమలు జరిపాలన్నదే మాత్రమే నని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

ఆ నిర్ణయాన్ని అమలు జరపడంలో మహారాజాల సహకారం పొందడానికి తాను అడుగుతూ వున్నానని కూడా అయన చెప్పారు.

ఈ సమావేశంలో పదిహేను మంది మహారాజాల ప్రతినిధులు పాల్గొన్నారు. హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

భారత ప్రధాని కౌలాలంపూర్ ఆగమనం

విమానాశ్రయంలో అఖండ స్వాగతం

కౌలాలంపూర్, మే 29— మలేసియాలో మూడు రోజులపాటు పర్యటించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడకు వచ్చినప్పుడు అదెకు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

ఆమె విమానంనుంచి దిగుతుండగా దాదాపు 15 వేల మంది ప్రజలు సుదూర అంతర్జాతీయ విమానాశ్రయంలో సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

1966 అక్టోబర్‌లో ప్రెసిడెంట్ దాన్యన్ మలేసియా వచ్చినప్పుడు అయనకు స్వాగతం చెప్పినవారి కంటె అధిక సంఖ్యాకులు నేడు విమానాశ్రయానికి హాజరైనట్టు స్థానిక అధికారి ఒకరు చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కందూభాయ్‌దేశాయ్ విశాఖపట్నం రేవును, నౌకా నిర్మాణ కేంద్రాన్ని తిలకించినప్పటి చిత్రం

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 29 — విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 112 ఫారన్‌హీట్ డిగ్రీలు

హైదరాబాద్‌లో 107.6 ఫారన్‌హీట్ డిగ్రీలు

వెంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి

నర్సరావుపేట ఫోన్ : 135

లక్ష రూపాయల పెట్టుబడితో 1962 నుండి ఏటేటా అభివృద్ధి చెందుచున్న విద్యాసంస్థ

పునఃప్రారంభం 6-6-1968

పరీక్ష ఫలితాలలో ప్రతిమ స్థానము. క్రమశిక్షణలో ఉత్తమము.

200 మందికి హాస్టల్ వసతులు. బాలికలకు ప్రత్యేక భవనములో ప్రత్యేక తరగతులు. ప్రత్యేకముగా హాస్టల్. 5 సంవత్సరములు దాటిన చిన్న పిల్లలకు హాస్టల్ వసతులతో ఇంగ్లీషు మీడియం తరగతులు.

మెట్రిక్, పి. యు. సి. పెవెంట్‌ఫారమ్ తరగతులు గలవు

జూన్ 6 వ తేదీనుండి విద్యార్థులు చేర్చుకొనబడుదురు

వైస్ ప్రిన్సిపాల్, శ్రీమతి వెంకటరమణ B.A.L.T, రిజిస్ట్రార్ డి. ఇ., ఎ.

ప్రిన్సిపాల్, బి. వెంకటేశ్వరరావు యం. ఏ.

1968 మే 30 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ తదియ
తదియ: రా॥ 7.24 అరుద్ర: సా॥ 3.53
వర్జ్యం: తె॥ 5.48 నుంచి
• • •
1968 మే 31 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చవితి
తవితి: రా॥ 8.55 పూర్వాషాఢ: సా॥ 6.04
శే॥ వ. ఉ॥ 6.43 వరకు
,, రా॥ 2.39 నుంచి 4.22 ,,

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పెద్ద మంత్రివర్గం

మైసూరులో శ్రీ వీరేంద్రపాటిల్ ముఖ్యమంత్రిగా ఏర్పడిన కొత్త మంత్రివర్గంలో 28 మంది సభ్యులట. ఏ విధంగా చూచినా ఇది పెద్ద మంత్రి వర్గమే.

శ్రీ పాటిల్ ఇంతటితో సరిపుచ్చడం లేదు. త్వరలో మరొక ఇద్దరు మంత్రులను పేన కుంటారట. అంటే మొత్తం 30 మంది మంత్రులు అవుతారు.

ఇంతకుముందు శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంలో 21 మంది మాత్రమే వుండేవారు. శ్రీ నిజలింగప్ప 21 మందితో పరిపాలనను నిర్వహించగా, శ్రీ పాటిల్‌కు 30 మంది మంత్రులు ఎందుకు కావలసి వచ్చారు?

మైసూరు కంటె ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణంలో జనాభాలో పెద్దది. అయినా ఆంధ్రప్రదేశ్ 17 మంది మంత్రులతోనే సరిపుచ్చడం లేదా? జనాభాలో తనకంటె పెద్దదైన మద్రాసు కూడా తక్కువ మందితో సరిపుచ్చుకోలేదా?

సరే. ఇంత పెద్ద మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన వారు దానిలో మాజీ ఆహారశాఖ మంత్రి శ్రీ వి. డి. జట్టికి స్థానం ఎందుకివ్వలేదో? శ్రీజట్టి వంటి సమర్థుడు, పరిపాలనానుభవం కలిగిన వ్యక్తికి మంత్రి పదవిని కల్పించలేక పోవడం విచారకరం. శ్రీ జట్టి కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి తనతో పోటీ చేసిన కారణంగానే ఆయనను నిరాకరించడం జరిగి వుండవచ్చునన్న నింద ఇందువల్ల శ్రీ పాటిల్‌కు రాదా?

ఆంధ్రప్రదేశ్ అవతరించినపుడు కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి శ్రీ సంజీవరెడ్డి శ్రీ గోపాలరెడ్డి గార్ల మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. శ్రీ గోపాలరెడ్డి ఓడిపోయారు అయినప్పటికి శ్రీ సంజీవరెడ్డి తన మంత్రి వర్గంలోనికి శ్రీ గోపాలరెడ్డిని ఎంతో ఉదారంగా చేర్చుకోలేదా?

ఇదే విధమైన ఉదాహరణ మద్రాసు కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి శ్రీ కామరాజ్, శ్రీ సుబ్రహ్మణ్యంగార్ల మధ్య పోటీ జరిగిన సందర్భంలో కూడా కానవస్తుంది. విజయం పొందిన శ్రీ కామరాజ్ ఓడిపోయిన శ్రీ సుబ్రహ్మణ్యంను మంత్రి వర్గంలోనికి తీసుకోవడమే కాక, ఆయనకు ఎక్కువ బాధ్యతలు కూడా అప్పగించారు.

అలాగే శ్రీ వీరేంద్రపాటిల్ తనతో పోటీచేసి ఓడిపోయిన శ్రీ జట్టిని మంత్రివర్గంలోనికి తీసుకుని వుంటే ఎంతో హుందాగా వుండేది. శ్రీ జట్టినే కాదు, ఆయనతోపాటు తన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వర్గం వారి నెవ్వరిని తీసుకోలేదు. (ఒకరిని ఇకపై మంత్రిగా తీసుకుంటామని శ్రీ పాటిల్ అన్నారనుకోండి) మైసూరు శాసన సభలో కాంగ్రెసుకువున్న మెజారిటీ పెద్దగా చెప్పుకోదగింది కాదు. కాగా పార్టీలో ఐకమత్యాన్ని కాపాడడానికి శ్రీ పాటిల్ చర్య తోడ్పడుతుందా? ఆయన తన ప్రత్యర్థులపై కక్ష వహించి వున్నారనే పేరు రాదా?

పాకిస్తాన్ పాతపాట

కాశ్మీర్‌పై చర్చలకు పాకిస్తాన్ సిద్ధంగా వున్నదట. పాకిస్తాన్ కొత్త విదేశాంగ మంత్రి అర్షద్ హుస్సేన్ మొన్న ఈ విషయం ప్రకటించారు.

అయితే, చర్చలకు సిద్ధంగా లేనిదెవరో? భారతదేశమా? ఇండియా కూడా పాకిస్తాన్‌తో వివాదాన్ని శాంతియుతంగా, చర్చలద్వారా పరిష్కరించుకొనాలనే భావిస్తున్నది. ఈనాడు కాదు, మొదటినుంచి అదే విధంగా భావిస్తున్నది. పన్నిన్ సార్లు ముఖాముఖి చర్చలలో పాల్గొన్నది కూడా, అవి విఫలమైన వంటే దానికి పాకిస్తాన్ మొండి పట్టుదలే కారణం.

మరొకసారి చర్చలు జరగడంలో తప్పేమీలేదు. కాని అవి కూడా పూర్వం వాటి వలెనే విఫలమై పోయే సూచనలు మొదటిలోనే కనబడుతుంటే అవి జరగడమే అనవసరం. ఫలప్రదం కాగలవన్న ఆశాభావం లేశమైనా వున్నప్పుడే చర్చలు జరగాలి.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చేసిన ప్రకటన చూడగా అంతా పాతపాటే. విదేశాంగ మంత్రి మారితే విదేశాంగ విధానంలో ఏ కొద్దిగానైనా మార్పు కలగవచ్చునని ఆశించడం సహజం. కాని పాకిస్తాన్ విషయంలో అలా కాలేదు. విదేశాంగమంత్రి మారాడు కాని, విధానం మాత్రం పాతదే.

భద్రతా సంఘం చేసిన తీర్మానాలన్నీ కాశ్మీర్‌ను వివాదగ్రస్త ప్రాంతంగా గుర్తిస్తున్నవట. ఆ వివాదంలో పాకిస్తాన్ కూడా భాగస్వామిని అట. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇప్పుడు చెబుతున్న ఈ మాటను ఇండియా ఎప్పుడూ కాదనలేదు. కాశ్మీర్ వివాదగ్రస్త ప్రాంతమే. అయితే ఆ వివాదం భారతదేశంలో అంతర్భాగమైన కాశ్మీర్‌ను పాకిస్తాన్ దురాక్రమణ చేయడం వల్ల ఉత్పన్నమైంది. ఆ దురాక్రమణ తొలగనంత వరకు వివాదం కూడా సమసిపోదు. కాశ్మీర్‌తో పాకిస్తాన్‌కు సంబంధం ఏదైనావుంటే అది దాని దురాక్రమణ ద్వారా సిద్ధించినదే.

అర్షద్ హుస్సేన్ మరొక విషయాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నారు. కాశ్మీర్ సమస్యపై ఇండియా ఇదివరలో అంగీకరించిన అంతర్జాతీయపు ఒప్పందాన్ని అమలు చేయాలట అంటే కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహించాలనే అతని ఉద్దేశం.

ఒకప్పుడు కొన్ని షరతులకు లోబడిన ప్లెబిసైట్‌కు మనం అంగీకరించిన మాట నిజమే. కాని, ఆ షరతులను పాకిస్తాన్ తిరస్కరించింది. అందుచేత ప్లెబిసైట్ ప్రసక్తి ఏనాడో పోయింది. ఆ తర్వాత కాశ్మీర్ చరిత్ర చాలా మారిపోయింది. ఇండియాలోని మిగిలిన రాష్ట్రాలతోపాటు జనరల్ ఎన్నికలలో పాల్గొని కాశ్మీరీలు ఇండియాలో తమ రాష్ట్ర విలీనీకరణను అనుమానానికి తావు లేకుండా సమర్థించారు. అందుచేత తిరిగి వేరే జనవాక్య చేకరణ ప్రశ్నేలేదు.

కనుక, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చెబుతున్న ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యపై చర్చలు జరగడం వృథాప్రయాస. ప్లెబిసైట్ ప్రతిపాదననే పట్టుకుని పాకిస్తాన్ వేళ్ళాడుతున్నంతకాలం చర్చలను గురించి ఇండియా ఆలోచించడం కూడా అనవసరం. మరేదైనా కొత్త ప్రతిపాదనను—ఇండియాలో కాశ్మీర్ ప్రతిపత్తికి భంగం కలిగిందని దాన్ని—పాకిస్తాన్ చేస్తే అప్పుడు మాత్రమే ఉభయ దేశాల మధ్య చర్చల ప్రసక్తి వస్తుంది.

టిక్కెట్టులేని వినోదాలు

వినోదపు పన్ను ఒక్క సినిమాం మీదనే ఎందుకు వెయ్యాలి? వినోదానికై సినిమా హాల్సులో మూగేవారి గోళ్లూడ గొట్టడం సబబైతే, వినోదానికై వీధులలో గుమిగూడే వారిని ఎందుకు విడిచిపెట్టాలి?

ఒక్క రకం వినోదం కాదు, ఎన్నెన్నో రకాల వినోదాలకు మన వీధులు నిలయాలు. పాములవాడు వాటిలో పాముతో ఆడిస్తాడు, గంగిరెద్దులవాడు గంగిరెద్దును ఆడిస్తాడు, మరికొందరేమో ఎలుగును, కోతిని ఆడిస్తారు. దొమ్మరివాడు గడపాతి, సర్కసు చేస్తాడు, మంత్రగాడు దోలు కొడుతూ, గారడీ చేస్తాడు. ఇవి సినిమాల కంటె తక్కువ వినోదాలా?

పోటీ పడి పాటకచ్చేరీ చేసే గాడ్దెలు, రంకెవేసి, మోరవంచి కుస్తీలు పట్టే ఆబోతులు వగైరాలు కూడా మన వీధులను వినోద కేంద్రాలుగా మార్చుతూ వుంటాయి. వీటిని చూడ్డానికి వేలమంది ఎగబడతారు.

ఉదాహరణకు మొన్న జమ్మాలో ఏమి జరిగిందో చూడండి. రెండు ఆబోతులు అక్కడ వీధిలో మల్లయుద్ధం చేశాయి. మూడవ ఆబోతు మధ్య మధ్య కొద్దిపాటిగా జోక్యం కలిగించుకుంటూ, "అంపైర్" వలె వ్యవహరించింది. ముప్పావు గంట సేపు జరిగిన ఈ మల్లయుద్ధాన్ని రెండు వేలమంది చూచారు. ఆ యుద్ధం జరిగినంత సేపు ఆ వీధిలో "ట్రాఫిక్" పూర్తిగా బంద్ అయిపోయింది

టికెట్టు కొనుక్కుని సినిమా వినోదాన్ని చూసేవారిపై పన్ను వేస్తున్నప్పుడు. టికెట్టు లేని ఈ వీధి వినోదంపై పన్ను ఎందుకు వేయరాదు? తమ ప్రభుత్వం ఆర్థికపు చిక్కులలో వున్నట్టు చెబుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ విషయమై గట్టిగా ఆలోచించాలి.

ఆగ్నేయాసియా దేశాలలో
ప్రధాని ఇందిర పర్యటన ఆంతర్యం

నాలుగు ఆగ్నేయాసియా దేశాల పర్యటనకు ఇండియా ప్రధాని ఇందిరా గాంధి వెళ్ళడం ప్రభుత్వం వైఖరిలో పెద్ద మార్పును సూచిస్తున్నది. ఆ దేశాలు మలేసియా, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్. అమె తండ్రికి అత్యంత ప్రియమైన ఇండోనేసియానుగాని, బర్మానుగాని శ్రీమతి ఇందిరా గాంధి సందర్శించకపోవడం గమనార్హం. ప్రధాని నెహ్రూ వ్యక్తిగత అభిప్రాయాల వలింగా దాటాకాలంగా విస్మరింపచేయబడిన ప్రాంతంపట్ల మన వైఖరిని పద్ధతిగా చేయడానికి ఈ పర్యటన వుద్దేశింపబడింది. ఆగ్నేయాసియాలో ఇండోనేసియా, బర్మాలతో సన్నిహితత్వం పెంపొందించుకోవాలన్న ప్రాతిపదికపై ప్రధాని నెహ్రూ తనవిధానాన్ని రూపొందించుకున్నారు. ఇందుకు కారణాలు కేవలం ఆదర్శ సంబంధమైనవి. ఎందువల్లనంటే, ఇండోనేసియా, బర్మా మొదలైన దేశాలు స్వాతంత్ర్యంకోసం పోరాడి, దాన్ని సంపాదించుకున్నందువల్ల వాటిపట్ల శ్రీ నెహ్రూకు ఎనలేని గౌరవం వుండేది. కాగా, మలేసియా, ఆస్ట్రేలియా, థాయిలెండ్, ఫిలిప్పీన్స్ వగైరాలు కేవలం సామ్రాజ్యవాద దేశాల తొత్తులుగా అయినకు కనిపించాయి. పోతే, ఇండోనేసియా, బర్మాలు పోషించిన విధానాలను అనుసరించాయి. ఇక అప్పట్లో చైనాతో మనకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. అందువల్ల కూడా ఆగ్నేయాసియాలో వి రాజ్యాలు మనకు మిత్రరాజ్యాలేనని అనుకోవడం జరిగింది.

కాని, ఈ కల ఇదే కరిగిపోయింది. చైనా మనపై దురాక్రమణ చేసింది. ప్రెసిడెంట్ సుకర్నో పోషించిన విధానం బయటపడింది. బర్మాలో ఉన్న "నావెలిస్టు" ప్రభుత్వానికి వ్యతిరేకి జరిగింది. ఇందువల్ల, మనకు ఆగ్నేయాసియాల ఒక ఎధానమంటూ లేక పోవడం జరిగింది. అంతేకాక, ఇండియాకు నిజమైన స్నేహితులెవరో కూడా తెలిసి వచ్చింది.

ఒకప్పుడు మలేసియాను బ్రిటిషువారి కొత్త కాలనీగా మనం భావించాము. కాని, చైనాదురాక్రమణ సమయంలో వే కాక, పాకిస్తాన్ దాడి సందర్భంలో కూడా అది మనకు పూర్తిగా సమర్థించింది. అలాగే జపాన్, ఇండియాలో ఆర్థికరంగంలో సహకారానికి ఉత్సాహపడుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లు పరిపరివిధాలు కాక, చైనా విస్తరణను నిలువరించడంలో కూడా తమ అనాసక్తిని వ్యక్తం చేశాయి. నిజమైన మిత్రులెవరో తెలిసి వచ్చింది.

కాగా, ఇప్పుడు ఇందిరా గాంధి చేసిన పర్యటన శ్రీ దేశాయి ప్రారంభించిన పర్యటనల కొనసాగింపు మాత్రమే. ఈ పర్యటనలు ఇండియా ప్రభుత్వ విదేశాంగ పిలిసీలో మార్పును సూచిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాలతో సంబంధాలను పెంపొందించుకోవడంలో ఆయా దేశాల రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవసలతో గల భేదాలను సయితం తాము పాటించబోమని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టం చేశారు. వెనుక ఆ యా దేశాలతో మన అదరసాన్నిహిత్యానికి

శ్రీ
ఏ. కె. వర్మ

ప్రాధాన్య మివ్వబడేది. కాని, ఇప్పుడు ప్రాంతీయతకు హెచ్చు ప్రాధాన్య మివ్వబడుతున్నది. దాన్ని మరొక విధంగా చెప్పాలంటే ఇకముందు ఇండియా అదర్శసామ్యం దృష్టితో కాక ప్రయోజనాలసామ్యం దృష్టితో వ్యవహరిస్తుందని తేలింది. ప్రాంతీయ సహకారం పటిష్ఠం కావడానికి ప్రయోజనాల సామ్యం ముఖ్యమని ఇటీవలి ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల చరిత్ర తెలుపుతున్నది. ఉదాహరణకు, వాటి విధానాలతో సంఘర్షణానంతరం పాశ్చాత్య రాజ్యాలు ఇండియాకు అప్పు సమస్యలను ఆపివేసినప్పుడు మనకు నాన్-ఎలైన్‌మెంట్ ఏర్పడింది. ముఖ్యంగా జింకీ, రాగి అవసరమైనాయి. బిటిష్ సమస్యలు చేయగలిగిన అస్ట్రేలియా ముందుకు వచ్చింది.

ఈ విధంగా ఈ ప్రాంతంలోని దేశాలు పరస్పరం సహకరించుకొనే తీరు మిగిలిన రెండు ఏర్పడ్డాయి. మొదటిది: యయాత్మాం యుద్ధ పరమాణు సంపర్యంలో సమస్యక్రమ అవసరం. రెండవది: 1971 నాటికి సూయెజ్‌కు తూర్పు నుంచి ఉపసంహరించుకోనడానికి బ్రిటన్ చేసుకున్న నిర్ణయం. యయాత్మాం యుద్ధంలో జరియ పక్షాన పరిణమిస్తుంది అర్థిక. మానవ సిద్ధులకు తగినంతగా రెండు ఎత్తులు కూడా యుద్ధ పరమాణుకు సిద్ధంగానే వున్నాయి తన ముఖ్యమైన ప్రయోజనాలకు, ప్రతిష్ఠకు భంగం కలుగకుండా యయాత్మాం యుద్ధాన్ని అనుసరించడానికి ఏ మార్గం అవలంభించవచ్చునా. పునరుగ్రహించుకోనడానికి అమెరికా సిద్ధంగా వుందన్నది సున్నితం యయాత్మాం యుద్ధం కనుక ఒక వాదం అనిపోతే, అమెరికా తన వాతావరణాన్ని ఇక అదనంగా చేస్తుంది. అదే వచ్చు. ఆ వాతావరణమంటే, అసియా నుంచి గడ్డిపై భారాల యుద్ధంలో కాలు గెలువజాలనని అమెరికా తెలుసుకున్నది.

కాగా, వియత్నాం నుంచి అమెరికా పైదొలగే అవకాశం, 1971 తర్వాత సూయెజ్‌కు తూర్పు నుంచి బ్రిటన్ పైదొలగడం ఇక కొన్ని సమస్యలను తెచ్చి పెట్టనున్నవి. వియత్నాం యుద్ధ విస్తరణ ప్రమాదం లేనప్పుడు చైనా తిరిగి తమ దళాలు కమ్యూనిస్టు ఉద్యమాలను పురోత్సాహపరచునని మలేసియా భయపడుతుంది. చిరకాలంగా బ్రిటిషు పాలనలో రక్షణ పొందుతున్న ఆస్ట్రేలియా. లోగడ బ్రిటిష్‌వారి ఆధీనంలో వుండ భారతీయ సైన్యం ద్వారా రక్షణ పొందే ఆస్ట్రేలియా ఇటీవల "సియాటో", "సీటో" వగైరా సంస్థల ద్వారా రక్షణ పొందాలని ప్రయత్నించింది.

కాని, ఆ సంస్థల వల్ల గల లాభాలు ఇటీవల దానికి తేలిపోవడంతో సంప్రదాయసిద్ధంగా ఇండియాతో గల ఏర్పాట్లను పునరుద్ధరించుకోవాలని ఆస్ట్రేలియా ఆలోచిస్తున్నది.

దీర్ఘ కాలిక పరిణామాలు

పోతే, వియత్నామ్ యుద్ధ పరిణామవల్ల తక్షణ పరిణామాలు మాత్రమేకాక, దీర్ఘ కాలిక పరిణామాలు కూడా వున్నాయి. ప్రపంచాన్ని తమ వలకు బదిలీకి తెచ్చుకునే ప్రయత్నంలో రష్యా, అమెరికాలు దాన్ని రెండు భాగాలుగా విభజించాయి ఇండియా వంటి దేశాలను అణ్వాయుధాలనుంచేకాక, అణు ఖర్చు నుంచి కూడా దూరం చేసే ఒప్పందాలకు ఈ రెండుదేశాలు రావడంలోని ఇది వ్యక్తం కాలేదు.

ఈ ఒప్పందంపై ఇండియాతో సంతకం పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని, చైనా బెదిరింపుకు వెళ్ళడం లేదు. ఒకవారి ఇండియా ఈ ఒప్పందానికి కట్టుబడి వుండడానికి అంగీకరించడం జరిగితే, ఈ రెండు అగ్ర రాజ్యాలు మరొక అగ్రరాజ్యంతో ఒప్పందం చేసుకోనడానికి మార్గం సులభం కాగలదుకదా! అప్పుడు ఆ అగ్రరాజ్యం ఎలుకలదికి బయత్నాం. కాంబోడియా, బర్మా, థాయిలెండ్‌లను అప్పగించడం జరుగుతుంది. (ఆ అగ్రరాజ్యం చైనాయేనని వేరే చెప్పక్కరలేదు)

కాగా, ఈ సమస్య ప్రమాదమే ఆస్ట్రేలియా, ఇండియా, మలేసియా, బర్మా, జపాన్‌లను సమ్మిళితంచేయాలి.

ఇటీవల ఆగ్నేయాసియా అభివృద్ధి మహాసభకు ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లను ఆహ్వానించడాన్ని ఎంతగా ప్రతిఘటించినా, సింగపూర్ వాటిని ఆహ్వానించడానికి నిర్ణయించింది. అలాగే సింగపూర్‌లో బ్రిటిషు కాంగ్రెస్ వరం నుంచి బ్రిటిషువారు ఉపసంహరించుకొన్నప్పుడు సింగపూరు బాగా దెబ్బతింటుంది. ఎందువల్ల నంటే సింగపూరు అదాయంలో మూడవ వంతు ఈ స్థావరంనుంచే లభిస్తుంది. ఈ స్థావరంలో ఉద్యోగంద్వారా 40 వేలమంది సింగపూర్ ప్రజలు జీవిస్తున్నారు. కాగా, తన ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగాలకు సింగపూరు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోగల సమర్థుడు. ప్రాంతీయ ఆర్థిక సహకారం ఆర్థికాభివృద్ధికేకాక రక్షణకు కూడా దక్కుని గ్యారంటీ అని ఇండియా, ఆస్ట్రేలియాలవలె సింగపూరు కూడా గుర్తించింది. శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన ద్వారా ఇండియా కూడా ఈ విషయాన్ని గుర్తించింది. అయా దేశాలతో రాజకీయ, ఆర్థిక సహకారాన్ని నాదించడం ఇండియాకు, దాని పొరుగు దేశాలకు కూడా ఎంతో ప్రయోజనకరం కాగలదు.

వార్తలలోనివ్యక్తి

ఫ్రాన్సు ప్రెసిడెంట్
జనరల్ డిగోల్

"యువారవ్ జబ్బు మనిషి" అని పేరు పొందిన ఫ్రాన్సును తిరిగి యథాస్థితికి మాత్రమే కాక పటిష్ఠమైన స్థాయికి తీసుకువచ్చిన ఘనత జనరల్ డిగోల్‌దే. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం మార్షల్ ప్రణాళిక సహాయంతో కమ్యూనిస్టు ప్రమాదం నుంచి తప్పించుకున్నందున ఫ్రాన్సు చల్లించిన మూల్యం అమెరికాకు ఉపగ్రహం కావడం. అయితే ఈ పరిస్థితి ఫ్రెంచివారిలో పెక్కు మందికి అసంతృప్తి కలిగించగా, తత్ఫలితమే తిరిగి రాజ్యాధికారానికి డిగోల్ రాక.

డిగోల్‌కు మొదటి నుంచి వ్యక్తిత్వం వుంది. అయితే, ఒక్కొక్కప్పుడు ఆయన ఏమిచేస్తాడో ఆయనకే తెలియని పరిస్థితి ఏర్పడుతుంది.

పదిహేడు సంవత్సరాల వయస్సు వరకు డిగోల్ పేరు పైకిరాలేదు తనకు పదిహేడు సంవత్సరాలలోపు వయస్సులో ఫ్రెంచి సైన్యంలో కర్నల్‌గా వున్నప్పుడు ఆయన భావి యుద్ధరంగంలో టాంకుల పర్యవేక్షించే పాత్రను వివరిస్తూ ఒక గ్రంథం వ్రాశాడు. అదేదో తెలిసి తెలియని ఒక కర్నల్ వగటి కబుర్లంటూ వ్రాసిన పుస్తకమని ఫ్రెంచి సేనానులు నిర్లక్ష్యం చేయగా, ఆ గ్రంథాన్ని హిట్లర్ తన సైనిక శిక్షణా కళాశాలలో పాఠ్యగ్రంథంగా పెట్టాడు. ఆ తర్వాత ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో హిట్లర్ టాంకులు అలాంటి పాత్రను నిర్వహించిందీ మనకు తెలుసు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో తాను వ్రాసిన గ్రంథాన్ని వుపయోగించి, హిట్లరు ఫ్రాన్సును టాంకులతో పట్టుకున్నప్పుడు డిగోల్ బ్రిటన్‌కు తప్పించుకుపోయి, అక్కడ స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వాన్ని స్థాపించి, హిట్లరుపై కత్తి కట్టాడు.

యుద్ధానంతరం బ్రిటన్‌లో చర్చిల్‌ను బ్రిటిషు ప్రజాభిప్రాయం తోసివుచ్చినట్లే డిగోల్ తమ ఫ్రాన్సు తోసివుచ్చింది. అంతే తేడాగా ఆయన ఫ్రెంచి రాజకీయ ప్రభుత్వానికి కొంతకాలం అధినేతగా వున్నాడు. ఆ తర్వాత ఫ్రాన్సు తరిత్ర మనకు తెలిసిందే. "మూన్నాళ్ళ ముచ్చట" ప్రభుత్వాలు ఫ్రాన్సును ముప్పతిప్పలు పెట్టాయి. చివరికి ఫ్రెంచి సైన్యం కూడా ఇండోచైనాలోను, అల్జీరియాలోను దాపు దెబ్బతిన్నది. ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థ దాదాపు దివాళా స్థితికి వచ్చింది.

ఇక గత్యంతరంలేక, అంతవరకు రాజకీయ అజ్ఞాత వాసంలో వున్న డిగోల్‌ను "నీవేతప్ప నిలిపే వరం బెడుగు"మని ఫ్రెంచి ప్రజలు కోరగా, ఆయన తిరిగి అధికారానికి వచ్చారు.

కొంచెం తరకుతనంతోనే ఆయన ఫ్రాన్సును పాలించాడు అల్జీరియాకు స్వాతంత్ర్య మిచ్చాడు. తన సైన్యంలో వచ్చిన తిరుగుబాటును ఎదుర్కొన్నాడు. ఆర్థిక వ్యవస్థను చక్కబరచాడు. సమాజ ఆయన తన దృష్టిని విదేశ వ్యవహారాలపై మరలించాడు.

కామన్ మార్కెట్టులోకి బ్రిటన్ ప్రవేశాన్ని ఆయన వ్యతిరేకించాడు చైనాను గుర్తించాడు. ఫ్రాన్సుకు అణ్వస్త్రాలను నిర్మించాడు. ఫ్రాన్సులో "నాటో" పై విరక్తి చెందాడు. "నాటో" నుంచి ఫ్రెంచి దళాలను ఉపసంహరించివేశాడు. అయన వైఖరి పాశ్చాత్య ప్రపంచంలోనే అలజడి రేగించింది.

ఇప్పుడు వున్నట్టుండి విమ్మకు పిరికి తనటు వున్న ఫ్రాన్సులో ఆకస్మికంగా కల్లోలాలు చెలరేగాయి. ఇప్పటివరకు బ్రిటిషు డిగోల్‌ను ఎదుర్కొనగలిగాడు. ఇలాంటి తుఫాన్‌లు డిగోల్‌కు మామూలే. మరి, దీన్ని ఈ ముప్పువాడు ఎలా రాజకీయ వేత్తతుదివరకు ఎంతవరకు ఎదుర్కొన గలడో చూడాలి.

—టి

ఎస్. ఎస్. పి. కార్యకర్తలకు శిక్ష

కలకత్తా సిటీ ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్ తీర్పు

కలకత్తా, మే 29— శాసనసభ్యులు సభ్యులు, సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు బెంగాలీ కాంగ్రెస్ కార్యదర్శి అయిన శ్రీ నరేన్ దాసేకు మరియుగురు ఎస్.ఎస్.పి. కార్యకర్తలకు కలకత్తా సిటీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టుముందు గత వారంలో ప్రదర్శన జరుపుతూ వుండగా వాడుతలెన్లు చెయబడ్డాయి. క్రమపద్ధతిగా ప్రవర్తించారని వారిపై ఆరోపించబడింది.

ఆ సమస్యపై తమ అభిప్రాయాలు చెప్పాలని తమ కార్యకర్తలు కోరుతున్నారని శ్రీ దాస్ కోర్టులో వాదించారు.

బెంగాలీ భాషను రాష్ట్రంలో అధికార భాషగా పెట్టాలని కోరుతూ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టుముందు గత వారంలో ప్రదర్శన జరుపుతూ వుండగా వాడుతలెన్లు చెయబడ్డాయి. క్రమపద్ధతిగా ప్రవర్తించారని వారిపై ఆరోపించబడింది.

ఆ సమస్యపై తమ అభిప్రాయాలు చెప్పాలని తమ కార్యకర్తలు కోరుతున్నారని శ్రీ దాస్ కోర్టులో వాదించారు.

అసియా అభివృద్ధి బ్యాంకుకు అమెరికా నిధులు

బిల్లును సెనెట్ కమిటీ తిరస్కృతి

వాషింగ్టన్, మే 29 — ఆసియా అభివృద్ధి ద్రవ్య సంస్థ అమెరికాయందు 20 కోట్ల డాలర్ల నిధిని పొందడానికి అవకాశమిచ్చే బిల్లు ఈ ఏడాది సంబంధించినంతవరకు చర్చకాక వ్యతిరేకాయత్నమైనదేనని విన్న ఇక్కడి కాంగ్రెసువర్గాలు తెలియజేశాయి.

సెనెట్ విదేశీ సంబంధాల సంఘం మొన్న జరిగిన సమావేశంలో ఈ బిల్లును తిరస్కరించింది. దీనివల్ల సెనేటులో ఎంపాలన్న ప్రతిపాదనకు అవకాశాలుంటే అవి, ప్రతికూలంగా అడ్డొచ్చి వచ్చాయి.

ఈ బిల్లు ప్రతిపాదించిన సవరణను సెనెట్ కమిటి ఆమోదించింది. దాని ప్రకారం యయాత్మాం యుద్ధం సమసిపోయే వరకు అమెరికా నుంచి ఆసియాఅభివృద్ధి బ్యాంకుకు వాడుకు 200 లక్షల డాలర్లకు మించకుండా మాత్రమే నిధులు లభిస్తాయి.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు విదేశ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించే విభాగం 40 కోటి డాలర్ల మేరకు నిధులు సమకూర్చాలన్న ప్రతిపాదనను సెనేటు సమానంగా వోటులవిధంలో సెనెట్ కమిటి ఆమోదించింది. ఆ నిధులు వాయిదా వేసుకున్నది.

అస్సాంలో రోడ్డు రవాణాకు అంతరాయం

వరదవల్ల వంతెన కూలిపోవడంతో

షిలాంగ్, మే 29— సిబ్‌సాగర్ జిల్లాలో దొకాక్‌హాట్ సమీపంలో నలభై అయిదు అడుగుల వెడల్పు వున్న వంతెన వరదల మూలంగా మన్ను కూలిపోవడంతో అస్సాం, లోయర్ అస్సాంల మధ్య రోడ్డు రవాణాకు అంతరాయం కలిగినట్టు విన్న ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ప్రయాణీకులను, పశువులను పడవల ద్వారా చేరవేస్తున్నారు.

అస్సాం ప్రధాన రోడ్డు ప్రాంతంలో ఎలుపు ప్రాంతాలన్నీ జలమయమైనట్టు కూడా ఆ సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బ్రహ్మపుత్రా, దాని ఉపనదులకు వరదలు వచ్చినట్టు కూడా ఆ సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

పెత్తందారు

"తేడా"



ఢిల్లీకి ఆయుధ సహాయంవల్ల వచ్చిన చిక్కులు

రష్యాకు పాకిస్తాన్ వివరించినట్లు ఆర్షద్ హుస్సేన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 29— ఇండియా కు పోవియెట్ యూనియన్ ఆయుధ సహాయం చేయడంవల్ల ఇప్పుడున్నవైన పరిస్థితి గురించి పాకిస్తాన్ యూనియన్ ఇప్పుడు బాగా అవగాహన చేసుకున్నదని వారి విదేశాంగ మంత్రి ఆర్షద్ హుస్సేన్ ఇప్పు చెప్పారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఈ విషయాన్ని గురించి ఇండియాకు తెలియజేసినదని అయన అన్నారు.

పోలియెట్ ప్రధాని కోసిగిన్ ఇటీవల పాకిస్తాన్ వచ్చినప్పుడు అయిన తో జరిపిన సంభాషణ ఫలితంగా రెండు దేశాలమధ్య మంచి అవగాహన ఏర్పడినదని ఆర్షద్ హుస్సేన్ చెప్పినట్లు వాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

రాజకీయ స్థాయిలో ఇండియాతో సమావేశం జరపడానికిగల అవకాశాలు ఏవాదాలు పరిష్కారానికి ఇండియా అంగీకరించడంపై అధారపడి వుంటుందని మంత్రి చెప్పారు.

కాశ్మీరీ సమస్య గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్ ఒప్పందాన్ని ఇండియా అమలుజరపడం లేదని ఆర్షద్ హుస్సేన్ ఆరోపించారు.

కాశ్మీరంతో ఒప్పందాన్ని ఇండియా అమలుజరపడం లేదని, ఆ సమస్యాన్ని కాయు పోవియెట్ యూనియన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని, హుస్సేన్ అన్నారు.

ఇతర అగ్ర రాజ్యాలకు కూడా ఈ విషయాన్ని తెలియజేస్తున్నట్లు హుస్సేన్ చెప్పారు.

హర్యానా మంత్రికి శాఖల విభజన

చండీగఢ్, మే 29 — హరియానాలో గత పొమవారంనాడు కొలువైన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ రాజ్ సింగ్‌కు కార్మిక, ఎంప్లాయిమెంట్, షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, ప్రింటింగ్, స్టేషనరీ శాఖల కేటాయించబడ్డాయి.

జాతీయ సమస్యలలో స్త్రీల ప్రముఖ పాత్ర

మలేసియా వార్తాసంస్థతో ఇంటర్వ్యూలో ప్రధాని ఇందిరా గాంధి వివరణ

కౌలాలంపూర్, మే 29—

ప్రపంచంలో ప్రతి చోట జాతీయ సమస్యలలో స్త్రీలు ప్రముఖ పాత్ర వహించగలరని ప్రధాని ఇందిరా గాంధి పేర్కొన్నారు.

వారిని విస్మరించడం జరగని పని. అంతేగాక వారు చూస్తూ మిన్నకుండి తూరని కూడా అన్నారు.

మలేసియన్ జాతీయ వార్తాసంస్థ దేర్నామాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆసంస్థ ప్రతినిధి అనియాలో స్త్రీలు రాజకీయాలలో ప్రముఖ పాత్ర నిర్వహించాలని మీరు భావిస్తున్నారా? అని భారత ప్రధానిని ప్రశ్నించారు.

అందుకు శ్రీమతి గాంధి సమాధానం చెప్తూ "స్త్రీలు అనియాలో వెనకబడ్డారు. ప్రపంచంలోని జాతీయ సమస్యలలో ప్రముఖ పాత్ర వహించవలసి వున్నదని చెప్పారు.

"జనాభాలో సగంమంది స్త్రీలు. అంటే కాక చరిత్ర శీల సంపదను మరచివలసిన దాన్యత స్త్రీలది. కనుక వారు అంటీ అంటనట్టు మిన్నకుండి పిలుపులేదు" అని శ్రీమతి గాంధి వివరించారు.

అసియాలో ప్రాంతీయ సహకారం, మలేసియా, ఇండియాల మధ్య సహకారం పెర్మాణ దేశాలను సంపన్న దేశాల ఆర్థిక సహాయం. వియత్నాం తదితర విషయాలను సంబంధించిన ప్రశ్నలను కూడా ఆ ప్రతినిధి అడిగారు.

వియత్నాంలో "శాశ్వత శాంతి సాధన విధానం" విషయంలో చాతదేశం అభిప్రాయాలను గురించి ప్రశ్నించగా ప్రధాని ఇందిరా వారిని సంభాషణలు ప్రారంభం కావడాన్ని హర్షిస్తుందని, వారిని సంభాషణలపట్ల ద్రోహ కార్యకలాపాలు విరమించవలసి, శాశ్వత శాంతి వాదన సాధ్యంకాగల దని ఇందిరా అభిప్రాయపడినదని వివరించారు.

పదవాల ఒత్తిడి, ప్రజలయొక్క తెలుపండా తమ పనివ్యత్తును నిర్ణయించుకొనే అవకాశాన్ని ఉత్తర, దక్షిణ వియత్నాం ప్రజలకు ఇవ్వాలని తాము ఉద్దేశ్యాన్ని పునరుద్ఘాటించడం మినహా, సంప్రతింపులు జరుగుతున్న ఈ సున్నిత సమయంలో తాము దేన్ని దలవలేదని శ్రీమతి గాంధి తెలియజేశారు.

భారత, మలేసియాల మధ్య సహకారం విషయంపై మాట్లాడుతూ శ్రీమతి గాంధి, ఉభయ దేశాలు వర్షమాన దేశాలైనప్పటికీ, ఉభయులు వాణిజ్యాభివృద్ధిని సాధించుకొనవలసినవి అన్నారు.

అలీన రాజ్యంగా ఇండియాకు సైనిక ఒప్పందాలవల్ల ప్రయోజనం లేదనికూడా అమె చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మే 29— తాము ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతించనందుకు నిరసనగా తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు నిన్న వాకౌటుచేసినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ఏ విషయంపై ప్రతిపక్షాలవారు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించినది ఆ రేడియో పేర్కొనలేదు.

ఈ ఆర్థిక సంవత్సరానికి తూర్పు రైల్వేలకు 11వ లక్షల ఖరీదు మంజూరు చేసే అనుబంధ ప్రతిపాదనలను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందు మాత్రం ఆ రేడియో తెలియచేసింది.

పాకిస్తాన్, ఇరాన్, టర్కీలతో

పార్లమెంటరీ విధానంపై శిక్షణ

లండన్‌లో నిర్వహించిన తరగతులకు ముగ్గురు భారతీయుల హాజరు

న్యూఢిల్లీ, మే 29— లండన్‌లో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ నిర్వహించిన "పార్లమెంటరీ విధానం, పాలన నిర్వహణ" అనే విషయంపై ముగ్గురు భారత అధికారులు సమగ్రంగా అధ్యయనం పూర్తి చేశారు.

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎస్. ఎస్. లథర్, మహారాష్ట్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఎస్. బి. చాన్వీ, మద్రాసు శాసన సభ్యుడు శ్రీ ఎ. ఎ. పి అప్పారావు ఈ అధ్యయనం తరగతులకు హాజరయ్యారు.

ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభమైన ఈ తరగతులలో భారతులను బ్రిటిషు కామన్వెల్త్ పార్లమెంటరీ డాక్టర్ కింగ్ ప్రసంగించారు.

పార్లమెంటులో స్పీకరు, అయన పాత్ర అనే విషయంపై డాక్టర్ కింగ్ ప్రసంగించారు.

బ్రిటిషు మాజీ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ కూడా క్యాబినెట్‌ను గురించి ప్రసంగించారు.

ఫరక్కా బరాజ్ సమస్యపై ఉన్నత స్థాయిల చర్చలు

పాక్ మంత్రి ఒత్తిడివాదం

న్యూఢిల్లీ, మే 29— ఫరక్కాబరాజ్ గురించి అధికార స్థాయిలో చర్చలు జరపడానికి పాకిస్తాన్ త్వరలో భారత ప్రభుత్వాన్ని కోరగలదని, పాకిస్తాన్ క్యాబినెట్ మంత్రి నజీర్ అహ్మద్ అన్సారీ గురువారం పదు పత్రికల అసెంబ్లీలో చెప్పారు.

ఫరక్కా సమస్యపై ఇండియా పాకిస్తాన్ ప్రధానులు ఇందిరా గాంధి, అయూబ్ ఖాన్ మధ్య ఇటీవల జరిగిన సంప్రదింపులు ఫలితంగా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఇరువురు ప్రధానులు ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరపడానికి అంగీకరించినట్లు అన్సారీ తెలియజేసింది.

ఈ సమస్యకు సంబంధించి ఇరువురు ప్రధానులు ఇచ్చిన ప్రకటనలు ఆధారంగా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఇరువురు ప్రధానులు ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరపడానికి అంగీకరించినట్లు అన్సారీ తెలియజేసింది.

ఈ సమస్యలో 15 లక్షల మంది ఉపాధ్యాయులకు సర్వస్వం వున్నది.

ఇరువైపుల పట్టుదలవల్ల ప్రయోజనం లేకపోవడం వల్ల సమస్య ఈ పర్యవసానానికి గురైనట్లు అన్సారీ అన్నారు.

తమ న్యాయమైన కోర్కెలను అమలుపరిచడానికి రాష్ట్రాలు కాని, కేంద్రం కాని భారతు చేయలేదని అయన అన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలను అంగీకరించవలసిందిగా సర్వులు చేసినట్లు వారికి ఉపాధ్యాయుల సమస్య త్వరలో రాష్ట్ర ప్రభుత్వాధికారులను కలుసుకొనగలదని అన్నారు.

రాష్ట్రాలు తమ కోర్కెలను అంగీకరించకపోతే ఏ పద్ధతిలో ఆందోళన జరపే పద్ధతులను సమస్య నిర్ణయించుకోగలదని అయన అన్నారు.

ట్రైనింగ్ పొందని ప్రాథమిక పాధ్యాయులకు కనీస వేతనం 150 రూపాయలు వుండాలని, ఉపాధ్యాయ వియోగకన్నింగ్ ఉటింగ్ ఫీజు వుండరాదు. జూనియర్ స్థాయి కొమ్మిలను సర్దుబాటుచేయాలని, పదవీ విరమణ వయస్సు పురుషులకు 60 సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నారు.

ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ప్రాథమికోపాధ్యాయుడు జీతం 90 రూపాయలు వున్నదని శ్రీ అన్సారీ అన్నారు.

రాజకీయ పరిస్థితిపై ఎ. ఐ. సి. సి. చర్చ

ప్రభుత్వ ఆర్థిక విధానాలను కూడా సమావేశంలో పరిశీలించే అవకాశం

న్యూఢిల్లీ, మే 28—

దేశంలోని రాజకీయ పరిస్థితిని గురించి, ప్రభుత్వ ఆర్థిక విధానాలను గురించి అదివారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో పరిశీలిస్తారు.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరగనుంది. ఎ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభం కావడానికి కొద్ది గంటలు ముందుగా అదివారం ఉదయం వర్కింగ్ కమిటీ సమావేశాన్ని అజెండాను ఖరారు చేస్తారు.

"పోవలిసు గ్రూప్"నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా నాయకత్వాన దాదాపు 100 మందికి పంపిన తీర్మానం చర్చలకు ప్రాతిపదికగా వుంటుంది.

వారు రెండు నెలల క్రితం పంజాబ్, బీహార్‌లలో ఎదురైన పరాజయాలకు వారు నాయకత్వంలోని కిసాన్ పార్టీ నాయకత్వంలోని కిసాన్ పార్టీ కారణమైనదని పేర్కొన్నారు.

అయితే అప్పటి నుంచి పార్టీ నాయకత్వానికి బలంకూర్చే అనేక అనుకూల పరిణామాలు సంభవించినవి, విరి సమ్మెలు కొరగాకుండా పోయినవి.

హర్యానాలో పార్టీ అధికారంలోకి వచ్చింది. కనీసం అనుకోని విధంగా ముగ్గురు నలుగురు ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించింది. రాజస్థాన్, పశ్చిమ బెంగాలలో "ఎస్టాబ్లిష్" స్థానాలలో చాలా ఎన్నికలు గెలుచుకోవడం జరిగింది.

సమావేశం కొరకు సభ్యుల తీర్మానం సవరణలలో చర్చ ప్రాతిపదికి కాగలదా లేక స్వయంగా అగిన తీర్మానంపైన చర్చ జరుగుతుందా అన్న విషయం వర్కింగ్ కమిటి నిర్ణయిస్తుంది.

పార్టి కేంద్ర ఎన్నికల సంఘాన్ని శాశ్వత పద్ధతిగా ఏర్పాటు ప్రతిపాదన సభ్యులలో అత్యాసక్తి కలిగిస్తున్నది.

ఎనిమిది మంది పార్లమెంటు దోస్తు సభ్యులతోనూ, అయిదుగురు ఎన్నికైన సభ్యులతో కలుపగల 13 మంది సభ్యులతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుతం జరిగే ఎన్నికల సమయంలో మాత్రం పనిచేస్తున్నది.

సభ్యులు బంగాలు, ఉత్తరప్రదేశ్‌లలో మధ్యంతరం ఎన్నికలకు అభ్యర్థులను ఎన్నికకు చేయడం దాని మొదటి కర్తవ్యం కాదు.

రాజకీయ పరిస్థితి గురించి పరిశీలించే ప్రధానంగా కార్యక్రమంనుంచి ఈ ఎన్నికల వల్ల సభ్యుల దృష్టి మరలిగలదని వారు భావిస్తున్నారు.

కేంద్ర ఎన్నికల సంఘంలో ఏ ఎన్నికల ద్వారా ఏంటి అయిదు స్థానాలను పెద్ద మంది అభ్యర్థులు వున్నప్పటికీ. పశ్చిమ కాంగ్రెస్ నాయకులు నాయగు సట్లజ్ దత్తరరామ్ సుభగేసింగ్, శ్రీ అబ్దుల్ హమీద్, శ్రీ విద్యానందరెడ్డి, శ్రీ సి. పి. గుప్తాలు ఎన్నిక కావడానికి అంగీకరించారు. కాగా, ఒక్క సీటుకు మాత్రం పోటీ జరగవచ్చు. దీనికి శ్రీ జి. ఎం. సాదిక్, శ్రీ కే. డి. మాలవియా, శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాల మధ్య పోటీ వుండవచ్చు.

అర్థం సమస్యల విషయంలో చర్చ ప్రధానంగా "ఏధాన వ్యతిరేకత" ఎక్కువ చర్చ జరిగే అవకాశం వున్నది.

ఆర్థిక మంత్రి, ఇవ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఆర్థిక వ్యవహారాలపై ముఖ్యమైన ప్రసంగం చేయవచ్చు.

ప్రధాని ఇందిరా గాంధి తన ఆగ్నేయాసియా పర్యటనపై ప్రసంగిస్తారు.

సమావేశానికి 400-500 మధ్య ప్రతినిధులు హాజరు కావచ్చు నని భావిస్తున్నారు.

ఫ్రాన్సులో సమ్మెలు 17 వ రోజుకూడా కొనసాగింపు

పారిస్‌కి సూరుకోట్ల డాలర్ల నష్టం వస్తున్నట్లు అంచనా

పారిస్, మే 28—ఫ్రాన్స్‌లో ప్రస్తుతం జరుగుతున్న కార్మికుల సమ్మె పరిమాణం సూదనలేమీ కానరావడం లేదు. ఈ సమ్మె వల్ల పారిస్ సూదుకోట్ల డాలర్ల నష్టం వస్తున్నట్లు ఆర్థిక కార్యదర్శులు అంచనా వేస్తున్నారు.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఎన్నడూ సమ్మె జరగ లేదు.

వేతనాలలో నూటికి పన్ను కట్టుబడి పెంచ ఎన్ను డంతో సహా ఇవాళ ఉదయంకూడా [illegible]

బొంబాయి విమాన ప్రమాదం

జకర్తా నుంచి దర్యాప్తు బృందం పయనం

జకర్తా, మే 28— గరుడ విమాన సంస్థకు చెందిన ఒకానొక బోయింగ్ విమానం బొంబాయిలో కూలిపోయినదన్న వార్త తెలియగానే గరుడ వైమానిక సంస్థ దర్యాప్తు సంఘాన్ని హుటాహుటిని బొంబాయి పంపింది.

ఇండోనేసియా ఆరోగ్య మంత్రి భార్య మృతి

అనేమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇండోనేసియా ఆరోగ్య మంత్రి జీ సివా దేవి భార్య కూడా కలరని జకర్తా విమానాశ్రయం అధికార వర్గంవారు చెప్పారు.

విమాన ప్రమాదానికి కారణాలు

విమానం కూలిపోవడం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పిదపనే ఇంజిను విస్ఫు అంటంతోటే వుండివచ్చునని పౌర విమాన యాన శాఖ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేటు విమానాశ్రయానికి తిరిగి రావాలనుకొని విమానాశ్రయంలో పరిస్థితులు ఇంజిను విస్ఫు అంటంతోటే తెలుసుకున్నారు. పక్షి ఢీకొనడం వల్ల ఇంజిను విస్ఫు అంటుకొనివుండవచ్చు అని పౌర విమాన యాన శాఖ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

రేణిగుంట రైలు ప్రమాదం

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

తిరుపతి, మే 28— రేణిగుంట ప్రమాదంలో కనీసం 12 మంది వ్యక్తులు చనిపోగా మరి 52 మంది గాయపడినట్లు దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. మూర్తి తెలియజేశారు.

ప్రమాదం జరిగిన మూడు పట్టిన లారీ శ్రీ మూర్తి ఎలిజిలతో మాట్లాడుతూ, ఏడు మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరి ఇద్దరు అస్పత్రిలో కన్నుమూయగా మరి నలుగురు చనిపోయినట్లు చెప్పారు.

రైలుపెట్టెల శిథిలాలు తొలగించి నప్పుడు మరి కొన్ని మృత దేహాలు బయట్పడవచ్చునని కూడా అయన చెప్పారు.

గూడ్సుబండి డ్రైవర్ అరెస్టు

మద్రాసు, మే 28— పరిధిలోనున్న వ్యాసర్పాడి రైలుకు డి కొన్న గూడ్సు రైలు డ్రైవరును తప్పిదంతో తీసుకున్నారు. దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్నారు.

గాయపడినవారి పేర్లు

ఈ రైలు ప్రమాదంలో ఈ క్రింది వారు గాయపడినారు: 1, రంగం ఇరి కొలయ (40) పాపనాయక్, నెల్లూరు జిల్లా. 2, పానయ్య రెడ్డి (40) పుదిలంటి, చిత్తూరుజిల్లా. 3, ఎ. ఎస్. లక్ష్మీనరసిమ్మ (28) పర్వతాల పేట్టరి, రేణిగుంట. 4, మల్లికార్జునరావు (10) జగన్నాథరావు సమాధిపురం, ఖమ్మం జిల్లా. 5, జగన్నాథమ్మ (38) ఖమ్మం. 6, వాసుదేవ (?) ఈ పేరు ఎవరిదో తెలియదు. 7, సుబ్బరామయ్య (35) ఖమ్మం. 8, దేవనకొండ (15) ఖమ్మం. 9, ఎం. ఎస్. నాగరాజు, ఖమ్మం. 10, వేణుగోపాల్ (8) పిదరాలు రెడ్డియార్. 11, ప్రభాకరావు నాయుడు (30) పిదరాలు రెడ్డియార్. 12, అబ్దుల్ కరీం (బ్రేకర్ల్ డ్రైవర్), 13, కె. పోల్సన్ (గ్యాంగ్‌మెన్), 14, ఎం. పాలకుంటయ్య (గ్యాంగ్‌మెన్), 15, ఒకపుష్పర్ అంబర్ సింగ్ పనిచేస్తున్నారు. 16, ఎం. (11 సంవత్సరాల బాలుడు) పుత్తూరు. 17, గోవిందరావు (ప్రయాణికుడు) రాయ పాయిస్సు. 18, పాయిగోపాలం. 19, పంగిల్యారావు, 20 సంవత్సరాలు జూనియర్, నెల్లూరు జిల్లా. 20, జయరామయ్య (17 సంవత్సరాలు) పూడి. 21, వాకిడి అడపాల్ర. అనంతపురం జిల్లా. 22, పంగిల్యా, గొల్లపల్లి కడప జిల్లా.

23, ధర్మయ్య, కస్తూరివారిపల్లి, కడప జిల్లా. 24, కే. సుబ్బరామయ్య, తిమ్మ [illegible] 25, ఎం. కృష్ణమూర్తి, [illegible] 26, ఎ. జయరాం, గ్యాంగ్‌మెన్ పరిదేలూరు. 27, ఎమయిరి, [illegible] 28, జయలక్ష్మి, [illegible] 29, [illegible] 30, ఎ. కృష్ణమూర్తి, [illegible] 31, పంచయ్య, [illegible] 32, పనిమ్మ, [illegible].

విదేశాలకు పంపే అయిలో రకం నమూనాలు

న్యూఢిల్లీ, మే 28— పశ్చిమ జర్మనీ, బ్రిటన్ తదితర దేశాలకు ఎగుమతి చేసే ఇనుప ఖనిజం నమూనాలను పరీక్షించి నివేదిక ఇవ్వడానికి ఇనుప ఖనిజ పరిశ్రమల సంస్థ ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది.

ఈ బృందం ఇనుప ఖనిజ పరిశ్రమలు ఎగుమతి చేసే ఇనుప ఖనిజ నమూనాలను పరీక్షిస్తుంది. ఇనుప ఖనిజ పరిశ్రమలు ఎగుమతి చేసే ఇనుప ఖనిజ నమూనాలను పరీక్షిస్తుంది.

బొంబాయి విమాన ప్రమాదం

జకర్తా నుంచి దర్యాప్తు బృందం పయనం

జకర్తా, మే 28— గరుడ విమాన సంస్థకు చెందిన ఒకానొక బోయింగ్ విమానం బొంబాయిలో కూలిపోయినదన్న వార్త తెలియగానే గరుడ వైమానిక సంస్థ దర్యాప్తు సంఘాన్ని హుటాహుటిని బొంబాయి పంపింది.

ఇండోనేసియా ఆరోగ్య మంత్రి భార్య మృతి

అనేమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇండోనేసియా ఆరోగ్య మంత్రి జీ సివా దేవి భార్య కూడా కలరని జకర్తా విమానాశ్రయం అధికార వర్గంవారు చెప్పారు.

విమాన ప్రమాదానికి కారణాలు

విమానం కూలిపోవడం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పిదపనే ఇంజిను విస్ఫు అంటంతోటే వుండివచ్చునని పౌర విమాన యాన శాఖ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేటు విమానాశ్రయానికి తిరిగి రావాలనుకొని విమానాశ్రయంలో పరిస్థితులు ఇంజిను విస్ఫు అంటంతోటే తెలుసుకున్నారు. పక్షి ఢీకొనడం వల్ల ఇంజిను విస్ఫు అంటుకొనివుండవచ్చు అని పౌర విమాన యాన శాఖ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

భారత ఇంజనీర్ల సంస్థ అధ్యక్షుడి మృతి

ఈ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో భారతీయ ఇంజనీర్ల సంస్థ 1968-69 అధ్యక్షుడు శ్రీ సి. ఎస్. అనేజా ఒకరు.

అయన భారతదేశంలో ఒక ప్రముఖ ఇంజనీర్లలో ఒకరు. శ్రీ అనేజాకు పెద్దకొడుకు, శ్రీమతి సంతోషాతో సంతానం ఇద్దరు వున్నారు.

అయన 1903 లో పాకిస్తాన్‌లో జన్మించారు.

జి. వెంకటరావు

జూన్ ఆరవ తేదీన కేంద్ర జల, విద్యుత్ సంఘం అధ్యక్షుడి పదవి స్వీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 28— కేంద్ర జల విద్యుత్ సంఘం అధ్యక్షుడుగా వియమితులైన రావు ఎలికి ఎలిక

స్వీకరిస్తారు.

శ్రీ రావు ఈ పదవికి నవంబరు 1వ తేదీన మొదట దక్షిణ భారతీయుడు. అయిన వయస్సు 56 సంవత్సరాలు.

ఆంధ్ర మద్రాసు రాష్ట్రంలో 1936 లో అసిస్టంట్ ఇంజనీరుగా జీవితం చేసిన శ్రీ రావు 1966 లో అదనపు చీఫ్ ఇంజనీర్ అయ్యారు. ఆ మధ్యనే సంవత్సరం చీఫ్ ఇంజనీర్ అయ్యారు.

దేశంలో చీఫ్ ఇంజనీర్లందరిలోకి అయన పిన్న వయస్కుడు. అంతేకాక అ పదవిని అన్నే సంవత్సరాలు నిర్వహించారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం, కృష్ణా జలాలలో మహా రాష్ట్రంలో వీ అప్పు భాం ఇరిగేషన్ ప్రాజెక్టులకు అయన అధిపత్యం వహించారు.

అయన గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సర్వీసు నుండి రిటైర్ అయ్యారు. అయితే, ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారుగా ఉన్నారు.

దేశంలో ప్రముఖ ఇంజనీర్లలో ఒకరుగా పేరొందిన శ్రీ రావు 1969 లో ఆస్ట్రేలియాలో జరిగిన, ఐదవ నాటి పథకాలకు సంబంధించిన సమావేశానికి హాజరైన భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

వందలకు సంబంధించిన ప్రపంచ పర్యాటక సమితి పరిశీలక బృందం అయన నేతృత్వంలో ఇటీవలనే ఇండియాలో పర్యటించి వెళ్లింది.

అయన గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సర్వీసు నుండి రిటైర్ అయ్యారు. అయితే, ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారుగా ఉన్నారు.

అయన గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సర్వీసు నుండి రిటైర్ అయ్యారు. అయితే, ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారుగా ఉన్నారు.

ఇండోనేసియా ఉద్యోగుల బృందం బొంబాయి లోక

బొంబాయి, మే 28— ఇక్కడకు సమీపంలో నున్న జరిగిన విమాన ప్రమాదాన్ని గురించి అధికార స్థాయిలో చర్చలు జరపడానికి ఇండోనేసియా విమాన యాన సంస్థకు చెందిన ఉద్యోగుల బృందం నేడు ఇక్కడకు వచ్చింది.

ఈ ప్రమాదం కారణాన్ని కనుగొనడంలో భారత ప్రభుత్వానికి తోడ్పడే ఉద్దేశంతో తాము ఇక్కడకు వచ్చామని శ్రీ బర్కా వ్యక్తిగతంగా చెప్పారు.

ఇండోనేసియా పౌర విమానయాన శాఖ డైరెక్టరీ శ్రీ ఎ. ఆర్. మర్జోకా శ్రీ బర్కాతో చర్చలు జరిపారు.

రైళ్లలో టిక్కెట్టులేని ప్రయాణీకులు

ఏడాదికి పదికోట్ల మేరకు నష్టం వస్తున్నట్లు అంచనా

న్యూఢిల్లీ, మే 28— టిక్కెట్టులేకుండా ప్రయాణం చేస్తున్నవారివల్ల భారత రైల్వేలకు ఏడాదికి పదికోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నది.

టిక్కెట్టు లేని ప్రయాణీకులు ప్రమాదాలు, దొంగతనాలవల్ల రైల్వే శాఖకు నష్టాలు పెరిగినవి.

1967-68 లో జరిగిన రైలు ప్రమాదాలలో 130 లక్షల రూపాయల నష్టం వచ్చింది.

మొదటి 11 మాసాలలో 38.32 లక్షల రూపాయల ఆస్తిని దొంగిలించారు. ఏడాది మొదటి అరు మాసాలలో దొంగిలించబడిన వస్తువులకు నష్టపరిహారంగా రైల్వే శాఖ 170 లక్షల రూపాయలు చెల్లించింది.

"మంచి కుటుంబం" శత దినోత్సవం

విజయవాడలో జూన్ 28వ తేదీన

విజయవాడ, మే 28— ఏడు పర్సెంట్ వారి "మంచి కుటుంబం" చిత్రం వేయి రాంధ్ర అంతటా విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. జూన్ 22వ తేదీతో 100 రోజుల ప్రదర్శన పూర్తికాగలదు. ఈ చిత్రం విజయవాడ, తణుకు, గుంటూరు, కాకినాడ, రాజమండ్రి, తెనాలి, కొత్తపేటలలో 100 రోజులు ప్రదర్శింపబడుతోంది. జూన్ 28వ తేదీన విజయవాడ అలంకార థియేటర్‌లో శతదినోత్సవం జరుగుతుంది. ఈ శతదినోత్సవానికి నిర్మాత, దర్శకుడు, పటి పిల్ల నాగేశ్వర్ విచ్చేస్తారు. 100 రోజులు ప్రదర్శించిన ప్రదర్శకులు హాజరవుతారు.

లారి బోల్తాపడగా ముగ్గురి దుర్మరణం

సంధ్యాల సమీపంలో దుర్ఘటన

హైదరాబాద్, మే 28— కర్నూలుజిల్లా సంధ్యాల సమీపంలో గత శుక్రవారం నాడు ఒక లారీ బోల్తాపడడంవల్ల ఒక స్త్రీతో సహా ముగ్గురు దుర్మరణం చెందగా, మరి ముగ్గురు గాయపడినట్లు పోలీసులకు అలస్యంగా అందిన అధికార సమాచారం ద్వారా తెలియవచ్చింది.

నాగార్జునసాగర్ నుండి వస్తున్న ఈ లారీలో అయిదుగురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారు.

ఈ సమస్యలో 15 లక్షల మంది ఉపాధ్యాయులకు సర్వస్వం వున్నది.

ఇరువైపుల పట్టుదలవల్ల ప్రయోజనం లేకపోవడం వల్ల సమస్య ఈ పర్యవసానానికి గురైనట్లు అన్సారీ అన్నారు.

తమ న్యాయమైన కోర్కెలను అమలుపరిచడానికి రాష్ట్రాలు కాని, కేంద్రం కాని భారతు చేయలేదని అయన అన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలను అంగీకరించవలసిందిగా సర్వులు చేసినట్లు వారికి ఉపాధ్యాయుల సమస్య త్వరలో రాష్ట్ర ప్రభుత్వాధికారులను కలుసుకొనగలదని అన్నారు.

రాష్ట్రాలు తమ కోర్కెలను అంగీకరించకపోతే ఏ పద్ధతులను సమస్య నిర్ణయించుకోగలదని అయన అన్నారు.

ట్రైనింగ్ పొందని ప్రాథమిక పాధ్యాయులకు కనీస వేతనం 150 రూపాయలు వుండాలని, ఉపాధ్యాయ వియోగకన్నింగ్ ఉటింగ్ ఫీజు వుండరాదు. జూనియర్ స్థాయి కొమ్మిలను సర్దుబాటుచేయాలని, పదవీ విరమణ వయస్సు పురుషులకు 60 సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నారు.

ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ప్రాథమికోపాధ్యాయుడు జీతం 90 రూపాయలు వున్నదని శ్రీ అన్సారీ అన్నారు.

ఇరాన్ రాజు సూచన

న్యూఢిల్లీ, మే 28— పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ కామన్ మార్కెటును ఏర్పాటు చేయవలసిందిగా ఇరాన్ రాజు సూచించినట్లు వారి రేడియో తెలియజేసింది.

టర్కీకు వార్తా ఎజెన్సీకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయన ఈ విధంగా చెప్పినట్లు ఆ రేడియో పేర్కొన్నది.

అట్టి మార్కెట్టును ఏర్పాటుచేయడానికి ముందు ఈ మూడు దేశాలు సహకరించుకోవాలని షా అన్నారు.

ఇండోనేసియా ఉద్యోగుల బృందం బొంబాయి లోక

బొంబాయి, మే 28— ఇక్కడకు సమీపంలో నున్న జరిగిన విమాన ప్రమాదాన్ని గురించి అధికార స్థాయిలో చర్చలు జరపడానికి ఇండోనేసియా విమాన యాన సంస్థకు చెందిన ఉద్యోగుల బృందం నేడు ఇక్కడకు వచ్చింది.

ఈ ప్రమాదం కారణాన్ని కనుగొనడంలో భారత ప్రభుత్వానికి తోడ్పడే ఉద్దేశంతో తాము ఇక్కడకు వచ్చామని శ్రీ బర్కా వ్యక్తిగతంగా చెప్పారు.

ఇండోనేసియా పౌర విమానయాన శాఖ డైరెక్టరీ శ్రీ ఎ. ఆర్. మర్జోకా శ్రీ బర్కాతో చర్చలు జరిపారు.

వెల్లింగ్టన్, ఢిల్లీలమధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం

ప్రధాని ఇందిర, హాలియోకెల సూచన

వెల్లింగ్టన్, మే 28—

ఇండియా, న్యూజిలెండ్‌ల మధ్య స్నేహ సంబంధాలను బలపరచుకొనడానికి ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకారాన్ని పెంపొందించుకొనడం అవసరమని ఉభయదేశాలు అంగీకరించినవి.

న్యూజిలెండ్‌లో ఇందిరా గాంధి రెండు రోజుల పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో రెండు దేశాలమధ్య వాణిజ్యం అభివృద్ధికి తర్వాలు గై కొనాలని పేర్కొన్నారు.

ఆసియాలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలన్న ఆకాంక్షను ఉభయదేశాల ప్రధానులు వ్యక్తంచేశారు.

రెండు దేశాల నాయకుల మధ్య తరచు చర్చలు జరు

పటాన్‌లో భూకంప బాధితుల కాలనీ

కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ చే ప్రారంభోత్సవం

కోయ్, మే 29— ఇక్కడికు సమీపంలో వున్న పటాన్‌లో నిర్మించబడిన భూకంప బాధితుల కాలనీ కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ వై. బి. చావన్ మొన్న ప్రారంభోత్సవం చేశాడు.

లక్ష యాభై అయిదువేల రూపాయల ఖర్చుతో ఆ కాలనీ నిర్మించబడింది. అవసరాన్ని మొత్తం మనకలాంటి గ్రూపు వివాహంగా ఇచ్చింది. ప్రభుత్వం, ప్రభుత్వ యజమాన్యాన్ని వదిలిపెట్టిన రెండువందల ఉద్యోగుల కుటుంబాలకు అక్కడ నివాసం ఏర్పాటుచేయబడింది.

శ్రీ చావన్ తన పర్యటన సందర్భంలో కోయినా ఆనకట్టవద్ద జరుగుతున్న రివేదు కార్యక్రమాన్ని కూడా పరిశీలించాడు.

భూటాన్ అభివృద్ధికి ఇండియా తోడ్పాటు

రాజు వాంగ్‌చుక్ వివరణ

థింపూ తోలింగ్ (భూటాన్), మే 29— దేవుని దయవల్ల భారతదేశ మిత్రుల తోడ్పాటుతోను భూటాన్ అసమాన అభివృద్ధి పథంలో అడుగిడుతున్నదని రాజు జిగ్మే దోర్జి వాంగ్‌చుక్ నేడిక్కడ చెప్పారు.

